నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఫోటో అంటూ జనతా ఎం. పి. శ్రీ సమర్ గుహ జనవరి 22వ తేదిన ప్రెస్ క్లబ్‌లో జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రదర్శించిన ఫోటో కల్పితమైన పోర్జరీ అని పశ్చిమ బెంగాల్ ఇందిరా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుబ్రత ముఖర్జీ అన్నారు.

22వ తేదీ గోష్ఠిలో శ్రీ గుహ నేతాజీ సజీవంగా వున్నారని అంటూ గత సంవత్సరం నేతాజీ భారత దేశంలోని దేవాలయంలో వుండగా తీసిన ఫోటో అంటూ ఒక ఫోటోను పత్రికల వారికి చూపించారు.

ఒక మహా నాయకుని పేకను స్వార్థ ప్రయోజనాలకు వాడుకునే దోరణి నిరసించ దగినదని శ్రీ ముఖర్జీ అన్నారు. శ్రీ గుహ తాను చెప్పిన విషయం నిజమని ముద్రవేయ దలచుకుంటే సాక్షాత్తూగా నేతాజీనే తీసుకొని రావాలని ఆయన అన్నారు.

కర్నూలు జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఎస్. హరిహరన్ రిపబ్లిక్ దినోత్సవసందర్భంలో మూడాని ఆదిశేషుకు (ఎడిమ్మిగనూరు) అదిక జొన్నసంటను విక్రయానికి 20 టన్నుల పండించినందులకు రజతపతకాన్ని బహూకరించారు.

శ్రీమతి గాంధీతో తెగతెంపులు చేసుకోమని అరసు వద్దకు జనతా నాయకుల రాయబారం

ఇండోర్, జనవరి 30 :

శ్రీమతి ఇందిరాగాంధీతో తెగతెంపులు చేసుకోవలసిందిగా కొంతమంది జనతాపార్టీ నాయకులు తమవద్దకు రాయబారం వచ్చినట్లు కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు గతరాత్రి జరిగిన ఒకపార్టీ కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు.

"శ్రీమతి గాంధీలో నాకుగల సంబంధాలను తెగతెంపులు చేసుకునే పక్షంలో కర్ణాటక ముఖ్యమంత్రిగా నేను నిర్విఘ్నంగా కొనసాగ వచ్చని కూడా ఆ జనతా నాయకులు నాకు హామీ ఇచ్చారు. అయితే నేను అందుకు అంగీకరించలేదు. ఇందిరాగాంధీతో తెగతెంపులు చేసుకోవడం అంటే నేను నా సమతా సమాజాన్ని పాడించవచ్చిన నానిబద్ధాభిప్రాయం అని శ్రీ అరసు అన్నారు.

ఇండోర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ అరసు దేశంలో ఆర్థిక సామాజిక న్యాయాన్ని సాధించటానికి ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతులకు కోటాయింపులు చేయటం తప్పని సరి అని అన్నారు.

ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిశీలించి, యింతవరకూ అవకాశాలు నిరాకరించబడుతున్న వర్గాల ప్రజలకు అవకాశాలు లభించేట్లు చూడటం అవసరమన్నారు.

జాతీయ జీవనంలో బలహీన వర్గాలు పాలు పంచుకొనవప్పుడు స్వరాజ్యానికి అర్థం లేకుండా పోతుందని, ఈపాడు కాకపోతే రేపైనా వెనుకబడిన వర్గాలకు ప్రతి రాష్ట్రం రిజర్వేషన్లు చేయకతప్పదని శ్రీ అరసు అన్నారు.

మాజీ నేరస్తుని అరెస్టు

హైదరాబాదు, జనవరి 30:

వాగిరెడ్డి అనే మాజీ నేరస్తుడ్ని, దొంగలించిన వస్తువులు అమ్మటానికి ప్రయత్నిస్తుండగా ఇక్కడ పోలీసులు అరెస్టు చేశారు.

గత లకోబరు నెలలో శ్రీ ఎస్. టి. శర్మ ఇంటికి కన్నం వేసి రు. 10 వేలు విలువ చేసే వస్తువులను దొంగలించిన సంఘటనలో వాగిరెడ్డికి ప్రమేయంకుంది.

పోలీసులు ఆతని వద్దనుంచి రు. 6 వేలు విలువ చేసే వస్తువులను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

సుంకేశులఆనకట్టకు ప్రమాదం లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 30 :

సుంకేశుల ఆనకట్ట మరమ్మతులు కొనసాగిస్తున్నామనీ భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ జి. వి. సుధాకరరావు చెప్పారు.

కనిపించిన లోపాలు ప్రమాదకరమైనవి కావని ప్రజలకు తెలిపారన్నారు.

బ్యారేజి నిర్మాణం చేసే విషయం ఆలోచిస్తున్నామని వచ్చిన వార్తలు సరిగాదని మంత్రి ఖండించారు. బ్యారేజీలవసరంలేదన్నారు.

మాటతప్పిన ప్రభుత్వం: కోర్టుకు హైజాకర్ల ఫిర్యాదు

లక్నో, జనవరి 30 :

ఇండియన్ ఎయిర్ లైన్స్ బోయింగ్ విమానాన్ని బలవంతంగా దారి మళ్ళించి ఆతరువాత లొంగిపోయిన హైజాకర్లు శ్రీ దేవేంద్రపాండే శ్రీ భోలా పాండే తాము లొంగిపోవటానికి ముందు ప్రభుత్వం తమకు యిచ్చిన హామీలను నెరవేర్చలేదని అదనపు చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేటుకు ఫిర్యాదు చేశారు.

తమకు జైలులో పైతరగతి సదుపాయాలు కలిగించటం జరుగుతుందనీ అంటే కాక శ్రీమతి గాంధీపై బనాయించిన తప్పుడు కేసులను ఉప సంహరించటం జరుగుతుందని ప్రభుత్వం తమకు వాగ్దానం చేసిన మీదటనే లొంగి పోవటం జరిగిందనీ అయితే ప్రభుత్వం ఈ రెండు వాగ్దానాలు యింత వరకూ నెరవేర్చ లేదనీ వారు అన్నారు.

మేజిస్ట్రేటు శ్రీ వి. డి. కేసర్ నిందితులు లిఖితపూర్వకంగా ఇచ్చిన మరో 14 అంశాల పాటు జుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

నిందితులకు బెయిల్ యివ్వరాదనీ బెయిల్ యిస్తే వారు దేశం నుండి పారిపోవచ్చనీ ప్రత్యుత్తరానికి ఆటంకాలు కలిగించవచ్చనీ ప్రాసిక్యూషన్ న్యాయవాది సి. బి. డి. క్రైంబ్రాంచ్ అధికారులు అంతకు ముందు మేజిస్ట్రేటుకు విజ్ఞప్తి చేశారు.

ఏడుగురి మృతి

కలకత్తా, జనవరి 30 :

ఇక్కడకు 18 కి. మీ. దూరంలోని పైలాన్‌లో ఒకబస్సు, రోడ్డు ప్రక్కనగల ఒకగోతిలో పడిపోగా ఏడుగురు వ్యక్తులు మరణించారు. చనిపోయిన వారిలో మహిళలు ఇరువురుకూడా వున్నారు. నలుగురికి గాయాలు తగిలాయి.

ఎదురుగా వస్తున్న లారీ వెనుకభాగాన్ని బస్సు గుద్దుకున్నదని, ఆతరువాత గోతిలో పడిపోయిందని పోలీసులు చెప్పారు.

కర్నాటకలో మరో ఎం. ఎల్. ఏ. సస్పెన్షన్

బెంగుళూరు, జనవరి 30:

కర్నాటక శాసనసభలో మరో జనతా సభ్యుడు శ్రీ జి. ఎస్. దేశముఖ్ వేడు సస్పెండ్ చేయబడ్డారు. దీనితో ప్రస్తుత సమావేశాలు పూర్తయ్యేవరకు సస్పెండు చేయబడిన జనతా ఎం. ఎల్. ఏ. ల సంఖ్య 55 కు పెరిగింది. శ్రీమతి గాంధిపై లోక్‌సభ చర్చకు నిరసనగా క్రిందటి నెల కర్నాటకలో జరిగిన దమర్జన్య కాండలను గురించి న్యాయదర్యాప్తు జరపాలని కోరుతూ సభా వ్యవహారాలకు అవరోధం కలిగించినందుకు వీరిని సస్పెండు చేయడం జరిగింది.

నేడు శాసనసభ సమావేశమైన వెంటనే శ్రీ దేశముఖ్ లేచి, ప్రతిపక్షంవారు లేకుండా సభా వ్యవహారాలు సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన పనంటూ వేదిక పైకి వెళ్లారు.

రెవిన్యూ మంత్రి శ్రీ బి. బసవ లింగప్ప వెంటనే ఆయనను సభనుండి సస్పెండు చేయడానికి ఉద్దేశింపబడిన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

జయప్రకాశ్‌తో గోస్వామి చర్చలు

పాట్నా, జనవరి 30

ప్రెస్ కమిషన్ అధ్యక్షుడు వ్యాయమూర్తి శ్రీ పి. కె. గోస్వామి నేడు ఢిల్లీ నుండి విమానంలో ఇక్కడికి వచ్చారు. శ్రీ గోస్వామి శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇంటికి వెళ్ళి ఆయనను కలుసుకున్నారు. ఉభయులు అరగంటసేపు మాట్లాడుకున్నారు.

సాహిత్య అకాడమీకి 10మంది సభ్యులు: ప్రభుత్వ నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 30

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సర్వసభ్య మండలికి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది పది మందిని సభ్యులుగా నియమించింది. ఆస్థాన కవి డాక్టర్ దాశరథి, డాక్టర్ సి. నారాయణరెడ్డి, మాజీ శాసనమండలిసభ్యుడు శ్రీ అచ్యుత రామరాజు, శ్రీమతి పి. యశోదా రెడ్డి, శ్రీ జె. బాపురెడ్డి, శ్రీ కె. సభా, శ్రీమతి ఎ. లక్ష్మీరమణ, శ్రీ మోదుకూరి జాన్సన్, శ్రీ గులాం యాసిన్, ఆర్థికశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ పి. ఎం. మోహనరావు. వీరు ఈ నెల 1 నుంచి పదేళ్లపాటు సభ్యులుగా వుంటారు. శ్రీ మోహనరావు అకాడమీ కోశాధికారిగా ఉంటారు.

శ్రీ యాసిన్ మాతృభాష ఉరుదూ అయినప్పటికీ, తెలుగు భాషా సాహిత్య సేవ చేస్తున్న విద్యావేత్త. ముస్లిం తెలుగు కవికి అకాడమీ సభ్యత్వం లభించడం ఇదే ప్రథమం. ఈయన ప్రసిద్ధ తెలుగు కవి, రాష్ట్ర సమైక్యతావాది, యువకులు. ఈయన రాష్ట్ర ఉరుదూ అకాడమీ సభ్యుడుకూడా.

కర్నాటకలో మరో ఎం. ఎల్. ఏ. సస్పెన్షన్

(1వ పేజీ తరువాయి)

సభ్యుడు శ్రీ జి. ఎస్. దేశముఖ్ వేడు సస్పెండ్ చేయబడ్డారు. దీనితో ప్రస్తుత సమావేశాలు పూర్తయ్యేవరకు సస్పెండు చేయబడిన జనతా ఎం. ఎల్. ఏ. ల సంఖ్య 55 కు పెరిగింది. శ్రీమతి గాంధిపై లోక్‌సభ చర్చకు నిరసనగా క్రిందటి నెల కర్నాటకలో జరిగిన దమర్జన్య కాండలను గురించి న్యాయదర్యాప్తు జరపాలని కోరుతూ సభా వ్యవహారాలకు అవరోధం కలిగించినందుకు వీరిని సస్పెండు చేయడం జరిగింది.

సాహిత్యంలో సామాజిక స్పృహపైఅన్వేషణప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 30:

సృజనను ఉత్పత్తిగా పరిగణించడం మార్క్సిసు లకు, పుస్తక విక్రేతలకు అలవాటయిందని, మార్క్సిస్ట్ మానవతావాది అని కాలితం నిత్యనూతనంగా ఉండే సారస్వతానికే ఆయన ప్రాముఖ్యం ఇచ్చాడని ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం ఇక్కడ జరిగిన సాహిత్య అకాడమీ సమావేశాలలో అన్నారు. సాహిత్య అకాడమీ అకాడమీ ఏర్పాటు చేసిన ఆధునికాంధ్ర సాహిత్య ప్రక్రియలపై సమీక్షా సదస్సులో శ్రీ సుదర్శనం 'నేటి సాహిత్యం— సామాజిక స్పృహ" అనే అంశంపై మాట్లాడుతూ సామాజిక స్పృహపై అన్వేషణఇప్పుడే ప్రారంభమయిందని, ఇది వాస్తవిక రాజకీయవాదు ప్రవేశపెట్టినదని, రాజకీయచేత్త వివాదాల కవిత్వానికి మొగ్గినంతగా సృజనాత్మక, వ్యంగాత్మక రచనకు ప్రోత్సాహమివ్వ మివ్వరని ఆయన అన్నారు.

తరవాత డా. దివాకర్ల వెంకటావధాని నేటి సాహిత్య విమర్శ—ప్రమాణాల స్థాయి' అనే అంశంమీద మాట్లాడుతూ, సాంప్రదాయిక విమర్శనా పద్ధతులను గూర్చి, ఆధునిక విమర్శనా పద్ధతులను గూర్చి ప్రసంగించారు.

"సాహిత్య భాష వ్యవహారిక భాష"పై డా. బూదరాజు రాధాకృష్ణ మాట్లాడుతూ, రాసేభాషకు, మాట్లాడే భాషకు ఉండే తేడాలను సోదాహరణంగా వివరించారు.

సమావేశానికి ముందుగా సాహిత్య అకాడమీకి అధ్యక్షులయిన డా. గోపాలరెడ్డిని, జనరల్ కౌన్సిల్ సభ్యులను పరిచయం చేయగా వ్యాస భారతి సంపాదకులు శ్రీ తాళిదాసు తెనిటి వింతు ఏర్పాటు చేశారు. డా. పురిపండా అప్పలస్వామి అధ్యక్షత జ్ఞానపీఠ అవార్డువంటి బహుమతి డా. గోపాలరెడి వంటివారే పొందాలని శ్రీ కాళిదాసు కోరారు.

ఇందిర నాం అవసరం: ఇ

జాతీయ నా వారు శ్రీమతి సంఖ్యాకులకు, నాయకురాలి శ్రీ అరసు

బాలల జాతీయ సంక్షేమ నిధి: కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 30

బాలల జాతీయ సంక్షేమ నిధి ఏర్పాటు విద్యా, సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ కేంద్ర చందర్ ఈ విషయం వెల్లడించారు. కేంద్ర నిధికి రాష్ట్రాలలో కూడా అలాంటివి ఉంటాయి.

అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఇక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ, బాలల సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు ప్రజల నుంచి ఈ నిధికి విరాళాలు సమాలు చేయాలని శ్రీ చందర్ విజ్ఞప్తి చేశారు.

బాలల ప్రయోజనాల పరిరక్షణకు ప్రస్తుతమున్న చట్టాలు సవరించాలని, అవసరమైతే కొత్త చట్టాలుచేయాలని విద్యా మంత్రి సూచించారు. ప్రస్తుత చట్టాలు శీఘ్రతరంగా అమలు చేయాలని కూడా ఆయన కోరారు. ఇందుకు పూర్తి సహకారం అందించాలని ఆయన స్వచ్ఛంద మహిళా సంస్థలు, తదితర సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

దేశంలోని 23 కోట్ల బాలల్లో 40 శాతం అంటే దాదాపు కోట్ల 20 లక్షల మంది కటిక దారిద్ర్యస్థితిలో జీవిస్తున్నారని, 81 శాతం అంటే 18 కోట్ల 70 లక్షలమంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారని శ్రీ చందర్ తెలిపారు.

రాజనారాయణ్ అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 30:

శ్రీ రాజనారాయణ్ నాయకత్వంలో ముగ్గురు సభ్యుల ప్రతినిధివర్గం మార్చి ఆఖరులో కాని ఏప్రిల్ ప్రారంభంలో కాని అమెరికా సందర్శించనున్నట్టు వుంది.

భారత్ సాంస్కృతిక సంస్థ, ఇండియన్ నేషనల్ పరమ్ వంటి అమెరికాలోని పలు భారతీయ సంస్థల వద్ద నుండి అమెరికా సందర్శించవలసిందిగా తనకు ఆహ్వానం వచ్చినట్టు శ్రీ రాజనారాయణ్ తెల్పారు.

శ్రీ మణిరాంబజ్రీ, ఎం. పి., 'ఫ్రెండ్స్ నెట్వర్క్' సభ్యులు మరికొందరు వారి స్వంత ఖర్చులో తన వెంట అమెరికా రావాలనుకుంటున్నట్టు చెప్పారని శ్రీ రాజనారాయణ్ తెల్పారు.

ఫిబ్రవరి 2 న అమెరికా రావలసిందిగా ఆహ్వానించారని, కాని యు. పి. లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితి కారణంగా తాను వచ్చే నెల అక్కడికి వెళ్లలేనని ఆయన చెప్పారు.

—:o:—

సహకార ఉద్యమంపై భారత్-శ్రీలంక ఒప్పంద

కొలంబో, జనవరి

జాతీయాభివృద్ధి కార్యక్రమాల్లో సహకార ఉద్యమాన్ని పటిష్టం చెయ్యడ ఆర్థిక్య మహాయానికి భారత—శ్రీలంక ఒప్పందం పై సంతకాలు

నిబంధనలమేరకు పని: సచివాలయ సిబ్బంది నిర్ణయం

హైదరాబాదు, జనవరి 30 :

ఇదివరలో తీసుకున్న నిర్ణయం మేరకు సచివ

వార్తా కదంబం

...ంటల పంచాంగం

1979 జనవరి 31 బుధవారం

శ్రీ శా... యణ శ్రీ నా... సం. మాఘ శుద్ధ చవితి రా. 10—28, పూర్వా... భాద్రప సా. 6—31, వర్జ్యం 3—30 ం 5—00 మ.

గురువారం 1979 ఫిబ్రవరి 15, ఉత్తరా... ఫల్గుణము శు., వర్జ్యం తె. భాద్రప సా. 6—06 మ. 4—33

...ంక శంభుప్రసాద్ కంఠాభరణము (1888 - 1972)

ఆంధ్రపత్రిక

ఒకటో తేదీ దాటకముందే

నెలవారీ యాత్రీయులు తమ మనియార్డరులు దా కొరకుండా పని చేయుటకై

వారాంతపు వరకు ధర్మనిధులు ఇవ్వండి.

(సు హి భా ర తము)

శ్రీలక్ష్మీనరసింహరావు సం. మాఘ శుద్ధ చవితి బు భ వా రం

ఇరాన్‌లో పరిస్థితి

అయితుల్లా ఖొమేయినికి శ్రీ భక్తియార్ ఇరాన్ ప్రధానిగా వుండటం ఇష్టంలేదు. శ్రీ భక్తియార్ ఆధునిక భావాలుకల వ్యక్తి. అయితుల్లా ఖొమేయినీ మతనాయకుడు. ఇజ్రాయల్ వంటి దేశంలో అత్యాధునిక పద్ధతులు కొన్ని వుండటానికి మతాభిమానం అంతగా అడ్డురావటం లేదు. ఒకప్పుడు రోమన్ కాథలిక్ పర్చి యూరప్‌లో ఆధునిక పరిణామాలనివ్యతిరేకించినట్లు చరిత్ర చెబుతుంది. ప్రస్తుతం క్రైస్తవమతం బలంగా వున్న దేశంలోనూ ఆధునిక సిద్ధాంతాలుగా పరిగణింపబడుతున్న వాటికి చెప్పుకోతగిన వ్యతిరేకత లేదు. యూరప్‌దేశాలు కొన్నింటిలో క్రైస్తవ చర్చిపట్ల ఎక్కువ స్థాయిలలో సహనంవంటిభావం వున్నాయి.

బంగ్లాదేశ్‌లో హిందువుల స్థితి పరిశీలనకు విజ్ఞప్తి

అలహాబాదు, జనవరి 30: 52 అసెంబ్లీ సీటాలోన్లను 7 సీటాలు బంగ్లాదేశ్‌లో జీర్ణావస్థలో ఉన్నాయని వాటి పునర్నిర్మాణానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం వెంటనే తగిన చర్య తీసుకోవాలని ప్రయాగలో జరిగిన రెండవ హిందూ ప్రపంచమహాసభవారు విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా బంగ్లాదేశ్‌లోని హిందువుల స్థితి గతులను, వాస్తవ విషయాలను తెలుసుకోటానికి హిందువుల పరిస్థితిని మెరుగు పరచే సలహాలను ఇవ్వడానికి భారతదేశం నుండి ప్రతినిధి వర్గాన్ని బంగ్లాదేశ్ పంపాలని ఈ సభవారు తీర్మానించారు.

భారతీయ సంస్కృతిని విదేశాల్లో చక్కగా ప్రచారం చెయ్యటానికి రాయబార కార్యాలయాల్లోని సాంస్కృతిక సంబంధాల ఉద్యోగులకు సరియైన శిక్షణ ఇవ్వాలని వారు కోరారు.

భామిని పూర్వీకులు భారతీయులే

న్యూఢిల్లీ, జనవరి 30: ఇరాన్ ప్రజానాయకుడు ఆయతొల్లా రుహోల్లా ఖొమేనీ పూర్వీకులు భారతీయులని నేడిక్కడ వెల్లడైంది.

ఖొమేనీ పూర్వీకులు కాశ్మీరులు. కొంతకాలం తరువాత వీరు తమ నివాసాన్ని లక్నోకు మార్చుకున్నారు.

జమ్మూ కాశ్మీర్ స్టేట్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ ఇఫ్తికార్ పాత్రికేయులతో కలసి చేసిన ప్రకటించిన విధంగా ప్రకటించారు.

ఖొమేనీ పూర్వీకులు కాశ్మీరులోనే వున్నారు. ఆయన పూర్వీకుల నివాసులని చెప్పడం సరికాదు.

పూర్వీకులలో ఒకరు కాశ్మీర్ నుంచి లక్నో వెళ్లి స్థిరపడ్డారు. ఖొమేనీ తాతగారుమాత్రం నివసించిన వ్యక్తి కాదు.

"ఖొమేనితో వారికు సరిపడని వారు వారికు ఆయతొల్లా. నేను విన్నదాని కలుసుకుని మాట్లాడగానే సంబంధం కలుపుకోగలరు."



రెండున్నర దశాబ్దాల విద్యాసేవలో పునీతమైన

సెయింట్ థెరీసా స్త్రీల కళాశాల

2

విద్యారంగం ఈనాడు ఎంత సంక్లిష్టతంగా వున్నా, దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో ఈ రంగం బాధ్యతను మరవరాదనేమాట, ఆ కారణం చేతనే ఇక్కడ కుమారి శీలావతి ఆధ్వర్యంలో జాతీయ సేవా కార్యక్రమాలు అవలు జరగుతున్నాయి. సిస్టర్ గ్రేసియాబా ఆధ్వర్యంలో పరోపకార విద్యా కేంద్రాలు ప్రారంభించబడుతున్నాయి. సెయింట్ థెరీసా విద్యార్థినులు ఏలూరు చుట్టుపట్ల పల్లెసీమల్లో రోడ్లు వేశారు, చెట్లు నాటారు, గ్రామీణ స్త్రీలకు ఆరోగ్య సూత్రాలు మరి జీవన పద్ధతులు బోధించారు. వైద్య సౌకర్యం అందించారు. లంకగులకు, బాధితులకు సేవ చేశారు.

ఏనాడూ, ఏ క్లాసులోనూ నూటికి నూరుశాతం తొంభై శాతం తక్కువ విద్యార్థినులు ఉత్తీర్ణులు కాలేదు. ఇటువంటి చివరకు కొన్నైన చేద అన్నట్లుగా, సెయింట్ థెరీసా స్త్రీల కళాశాల విద్యార్థినులు, విజయవాడకు ఆకాశవాణి కేంద్రానికి వెళ్లి, ఆరుబయట రంగస్థలంలో కుమారి ముక్తేవి మంగతాయారు, జానకీరామశర్మ, శ్రీరామచంద్రమూర్తుల నేతృత్వంలో అభిజ్ఞాన శాకుంతలం ప్రదర్శించి సదస్సుల మెప్పు పొందారు, శ్రీ వాత్సవగారు బతికివున్న రోజుల్లో! అంతః కళాశాలల పోటీల్లో సంగీత, నృత్య కళల పోటీల్లో అనేక బహుమతులు పొందారు. ఈ కళాశాల విద్యార్థిని జ్యోత్స్న పన్నెండు దేశాలు పర్యటించి కువైట్, టూనిస్, అల్జీర్స్, రోమ్, మొనాస్టీర్‌వంటివాటి విదేశ ప్రేక్షకుల సమక్షంలో కూచిపూడి నాట్య పతాకాన్ని గురవేసింది. మరో విద్యార్థిని పూర్ణకాంతి అఖిలభారతం లోనూ ఐ. ఏ. ఎస్. పరీక్షల్లో ఆరవ స్థానాన్ని సంపాదించింది. మరో విద్యార్థిని జాన్సీలక్ష్మి మంత్రసిద్ధ నవలా రచయిత్రిగా ప్రసిద్ధి పొందింది. ఇక్కడ పాట్య బోధనమే కాదు, కళాబోధనం కూడా సాగుతుంటుంది. ఆవారతం. ఈ నీట వీణా వాదనమూ వినిపిస్తుంటుంది, లాబొరేటరీల్లో మరి ఒకవంక శోధన వాళికల్లో ప్రయోగాలూ జరుగుతుంటాయి. ఇక్కడ విద్యార్థినులకు ప్రార్థనతో కళాశాల పటన కార్యక్రమం ప్రారంభమవుతుంది. క్రీస్తు యన్నకు సి. యస్. యః. తరగతులు, అందరకు మోరల్ ఇన్‌స్ట్రక్షన్స్, ఆటల పోటీలు, వక్తృత్వ పోటీలు, నాటకాల పోటీలు, పాటలపోటీలు, ఆటల లందున అణగి ఇక్కడ విద్య కోకిల నలుకుతుంటుంది. స్ఫర్థలందున విద్య వర్ధిల్లుతున్నది.

రజతోత్సవ సుందరి కాక పూర్వమే ఈ కళాశాలను బ్రహ్మానందరెడ్డి, పి. వి. నరసింహారావు, వెన్నారెడ్డి, గోపాలరెడ్డి ప్రభృతులు ఉత్సవ సమయాల్లో పలకరించారు. బిషప్‌తుమ్మాపంటోవారు భవనాలకు శంకుస్థాపన చేశారు. మదర్ థెరీసా, జిల్లెళ్లమూడి అమ్మ, లక్ష్మణ యతీంద్రలవంటివారు వచ్చి ఆశీస్సు లందించారు. బ్రహ్మానందమూర్తి విశ్వనాథ, మహాకవి శ్రీ శ్రీవంటివారు కవితాభిషేకం చేశారు. మహానటులు, గాయకులు కళాకారులు ఎందరో ఇక్కడ సమ్మేళనాలైనారు. ఈ కళాశాల విద్యార్థినీ బృందాలు శ్రీలంక, నేపాల్ ప్రభృత దేశాలు పర్యటించి ఆదరణ పొందారు.

సెయింట్ థెరీసా కళాశాల ఇంతటి సమున్నత స్థితి పొందడానికి పాటుపడిన వనిత మొదటగా కుమారి సావిత్రి. స్థిరత్వం సంపాదించుకోవడానికి రెండవ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్. జస్టా కారణం. ఆమె స్వచ్ఛతకు, స్థైర్యత్వానికి, గభీర మనః స్థితికి మరో పేరు. ఈవాటి వరణత్వానికి, ప్రియత్వానికి సిస్టర్ జోసెఫిన్ ప్రధాన కారణం. గత పద్నాలుగేండ్లుగా సిస్టర్ జోసెఫిన్ ప్రిన్సిపాలుగా పనిచేస్తున్నారు. అనల్ప కార్య మహిమాన్వితురాలు ఆమె. రజతోత్సవ సందర్భంగా యం. ఏ., యం. ఎస్. సి. లలో క్రొత్త క్రొత్త కోర్సులు ప్రారంభించాలని ఆమె యత్నిస్తున్నారు. ఒకటి రెండు లక్షల రూపాయలు శాశ్వత నిధిని ఏర్పాటుచేసి, ఆ నిధిపై వచ్చే సొలుపరి వడ్డీలో, బీద విద్యార్థినులకు కులమత వర్గ భాషావర బేద రహితంగా సాహాయ్యం చేయాలని ఆమె ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఆమె ప్రయత్నాలకు భగవంతుని ఆశీర్వచనం ప్రధాన బలం. తెలుగు నాట ఒక మంచి కళాశాల అభివృద్ధి చెందాలన్న ఆంధ్రుల ప్రగాఢ వాంఛ మరో కారణం. విసీల కల్లోల సంద్ర జలాల మధ్య వంటరి ప్రశాంత దీవిగా థెరీసా కళాశాల ఆ ప్రశాంతతను కాపాడుకుంటూ విలువలను పరిపోషించడం సంస్కృతీ పరుల చిరంతన ధర్మం:

(అయిపోయింది)

కొండముది శ్రీరామచంద్రమూర్తి

లేఖలు

చరణ్‌సింగ్ వైఖరి

ఆర్యా, గత ఎనిమిది మాసాలుగా నలుగురు పడుతున్న జనతా సంక్షోభం చవుదరి చరణ్‌సింగ్‌గారు మంత్రి వర్గంలో ఒక ఉపప్రధానిగా చేరటానికి ఎట్టకేలకు సమ్మతించటంతో ముగిసినట్లే నని కొంతమంది అనుకుంటున్నారు. కానీ ఏ విషయంలోనూ నిలకడ లేని చవుదరీ సాబ్ మనస్తత్వం తెలిసిన వారు నమ్మలేరు ఆయన ప్రమాణం స్వీకారం చేసేవరకూ! ఏమంటే విలేఖరులు మీరు మంత్రి వర్గంలో చేరుతున్నారటగా? అని ప్రశ్నిస్తే ఆలాగే కనిపిస్తుంది! అనే ఆయన దోరణిని ఏమనుకోవాలి! ఒకరకంగా తిరిగి ఆయన మంత్రివర్గంలో చేరటానికి సమ్మతించారంటే కక్కిన కూటికి. . . ? అనే అనుకోవాలి! ఇద్దరు ఉపప్రధానులుండటానికి అంగీకరించ లేదు మొదట! కాని మరి యిప్పుడు ? మొరార్జీతనతో ఒక చప్రాసీతోమాట్లాడ తీరు భాష ఉపయోగించారని ఆక్రోశించిన చరణ్ మరి యిప్పుడు అదేనాయకుని దగ్గర ఉపప్రధానిగా ఎల్లా సమగలగటానికి నిర్ణయించుకున్నారు? పదవీ వ్యామోహమే మెండుగా కనిపిస్తున్నది కాంతి దేశాయ్ విషయంలో గల పట్టు యుహర్యానా ముఖ్యమంత్రిగారి కుమారుని విషయంలో ఏమైంది? ఇందిరా గాంధిని నోడించినందుకు తనకే ప్రధానమంత్రి పదవి రావలనే దోరణిలో వున్న రాజనారాయణ చరణ్‌కు ఏ విధంగా దొహదం చేస్తారు. యీ విధంగా ప్రశ్నించుకుంటూ పోతే అంతూ, దరీ లేకుండా సాగి పోతుంది. చరణ్‌సింగ్ దోరణి అద్దం పట్టినట్లు చూపించిన ఎడిటోరియల్ 24.1.79 హర్షించదగ్గది.

సుంకర భాస్కరరావు, తుని, (తూ.గో) —533 401

నేతాజీ సజీవుడా?

ఆర్యా, భారత స్వాతంత్ర్య విప్లవ సింహం నేతాజీ విమాన ప్రమాదంలో మరణించలేదని, ఇంకా బ్రతికే వున్నట్లు నమ్మశక్యమే కాని సమర్‌గుహ వాదనలోని నిజానిజాలు బయట పెట్టుటకు వెంటనే తీవ్రమైన కృషి జరగాలి. నిజముగా బ్రతికి వుంటే ఆ మహనీయుడు ఇంతకాలం అజ్ఞాతంలో వుండవలసిన అవసరం ఏమిటి? భారత జాతికి గర్వకారణమైన ఆ వ్యక్తి నిజముగా సజీవుడా? ఈ వార్త నిజమా? వెంటనే ఈ వార్త ప్రభుత్వం ధృవపర్చాలి.

బొబ్బిలి బంగారయ్య, గొల్లవారివీధి ఆకివీడు— 534235. (ప. గో.)

నేటి దేశ పరిపాలనాక్రమం

ఆర్యా, భారతదేశంలో స్వరాజ్యం వచ్చి సుమారు ముప్పది సంవత్సరములు గడిచినది. ఆ నాటి నుండి ప్రజాస్వామ్యం అనే వ్యవస్థ క్రింద పరిపాలన సాగిస్తూ యున్నారు. గాని పరిపాలన పటిష్ఠత గాలేక వెర్రి తలలు వేస్తూ యున్నది. ప్రజలకు ప్రజా వాయకులకు, పరిపాలన యంత్రాంగానికు నాలు గారి మేడలుగా వున్నది. స్వలాభ పరులు ప్రతిదినం పార్టీలు మార్చుటను అధిక లాభార్జనలు చేయుచున్నారు. తమ్మూలంగా దేశంలో అరాచకం, అవినీతి లంచగొండితనం అక్రమ పక్షపాతం స్వైరవిహారం చేస్తూయున్నది. గ్రామ పంచాయితీ లగాయితు పార్లమెంటు వరకూ గల ప్రజాప్రాయకులు స్వార్థ పరులే గాని ఒక్క విస్వార్థ పరుడు లేడు. దేశ క్షేమం కోరే వాయకుడు ఒక్కడూ లేడు. నేటి పాలనావ్యవస్థ గూడా నిరుద్యోగం, అవినీతి, అన్ని ప్రభుత్వాలలో లంచగొండితనాన్ని పరిష్కరించలేక విఫలమయినది. బీదవాడు మరీ బీదవాడై పోతున్నాడు. 60 శాతం నిరుపేదలుగా వున్నారు. 200 కుటుంబాలలోనే దేశ సంపద యావత్తు విపరీతంగా పేరుకు పోతున్నాయి. యిప్పటికైనా ప్రభుత్వం పరైన మార్గాన నడిపించి ప్రజాస్వామ్య వ్యవస్థలో నిజమైన అర్థం కల్పించుదురని ఆశించుచున్నాను.

తాడాల గంగరాజు, శ్రీరామా వర్సరీ, ఖుర్రిలంక, రాజమండ్రి తాలూకా (తూ. గో.)

బస్సు సౌకర్యం కావాలి

ఆర్యా, మా వూరు గిరినగర్‌లో 3 వేల ప్రజలున్నారు. కాని బస్సు సౌకర్యం మాత్రం లేదు. గిరినగర్‌కు బస్సు సాప్‌కు 2 కి. మీ. దూరము.

ఎం. పోతాలు, 11—90, గిరినగర్ హైదరాబాదు —500039

యు. పి. ఎస్. సి పరీక్షలు

ఆర్యా, భారత ప్రధాని మురార్జీ దేశాయ్ ఇటీవల యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలను హిందీ, ఇంగ్లీష్ భాషలలోనే మాత్రమే కాకుండా ఇతర ప్రాంతీయ భాషల్లో వ్రాయడానికి అనుమతిస్తే 121 విషయాలకుగాను 1051 ప్రశ్న పత్రాలను అచ్చువేయవలసి యుంటుంది. దాని కారణంగా ఈ యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షలు ఇతర ప్రాంతీయ భాషలలో వ్రాయడానికి అనుమతించబోమని చేసిన ప్రకటన దక్షిణ ఇండియా (హిందీ భాషేతర విద్యార్థులోకం యొక్క కొండంత ఆశ అడియాశ చేసి నిరాశ లోకానికి విసిరింది.

ఈ విధమైన మొండి వైఖరి ప్రాంతీయ విభేదాలకు దారితీయగలదు. మనసుంటే మార్గమే లేదా అన్నట్లు ఇది కేవలం ఉత్తమ అధికార స్థానాలను హిందీ వాళ్ళు దొంగిలించవలెనన్న దురుద్దేశ్యమాత్రమే. దక్షిణ భారతీయులు విదేశీ భాషలోను, ఉత్తర భారతీయులు వారి మాతృ భాషలోను వ్రాయడానికి అనుమతివ్వడం న్యాయమా?

మేము దక్షిణాది రాష్ట్రాల ముఖ్య మంత్రులను ఈ పరిక్షలను వారివారి మాతృ భాషలలో వ్రాయడానికి అనుమతించేటట్లు గాని, హిందీ ప్రశ్న పత్రాలను రద్దు చేసి—కేవలము ఇంగ్లీషులోనే పరీక్షలను నిర్వహించి సమాన న్యాయం చేకూరేటట్లు చేయడానికి కృషి చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

బి. ఎ. ప్రసిసా, కె. వి. ఆర్. కాలేజి, నందిగామ.

స్వర్ణముఖి - సీత కాల్వపై రహదారి

ఆర్యా, గుడిమల్లం అను గ్రామము రెణిగుంట విమానాశ్రయమునకు — సాపావాయుడుపేటకు ఎగువన వున్నది. ఇప్పటి దేవాలయములోని శిల్పముల అపురూప సౌందర్యమును గురించి వినని వారు భారత దేశమంతలోనే కారు, యూనాట్ ప్రపంచములోనే చాల అరుదుగా వుంటాయి. ఈ శిల్పముల క్రీస్తు పూర్వం 1 వ శతాబ్దమునకు చెందినట్లు చరిత్రకారులు అందరూ అంగీకరించినారు. ఇక్కడి గర్భగుడి గుర్రపు నాడా ఆకారంలో వున్నది. యాత్రికులు యీ గ్రామమునకు చేరుకోవాలంటే మధ్యలో వున్న స్వర్ణముఖి నది, సీత కాల్వ దాటవలసి వున్నది. దోర్డు బండ్లుకూడా వెళ్లడానికి చాలా కష్ట మంగా వున్నది. స్వర్ణముఖి నది పైనను, సీత కాల్వ పైనను శాశ్వతమైన వంతెన లను నిర్మిస్తే యీ అరయమునికి అభివృద్ధి చెందుతుంది.

డా. తలు పూరు నాగేశ్వరరావు 4—12, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, చంద్రగిరి— 517101

దేశానికి వెన్నెముక

ఆర్యా, దేశానికి వెన్నెముక రైతు. అవును. వెన్నెముక లేనిదే మానవుడు లేడు. అట్లాగే రైతు లేనిదే దేశము లేదు. కాని ఇప్పుడు రైతుకి వెన్నెముకకు ఇచ్చిన విలువ కాదు కదా కొన్ని సందర్భాలలో వెంట్రుకల వాసి విలువ కూడా ఇచ్చుటలేదు. ఇప్పుడు భారత దేశంలో వ్యవసాయము అనేది లాభము లేని వృత్తిగా తయారయినది. మనదేశములో లాభము లేని వృత్తి వ్యవసాయం ఒక్కటేనని, అతిదరికన్న ఆదాయం కుడు రైతు ఒక్కడేనని నిస్సందేహంగా చెప్పవచ్చు.

రైతు కష్ట ముల సాగరములో మునిగి పోతున్న సమయములో, రాజకీయ నాయకులు తమకు ఏమీ పట్టనట్లు గా తమ పాత గొడవలో మునిగి తేలుతున్నారు. అంతేకాదు. కొందరు రాజకీయ వాయకులు తమ పదవులలో కూర్చుని విలాసాలలో మునిగి తేలుతుండగా ఉద్యోగస్తులు వెలవెలా తమ జీతములకు పొందుతూ జీవించుచుండగా వ్యాపారస్తులు లాభాలను ఆర్జించుచుండగా దేశ ప్రజలందరికి జీవనాధారమైన రైతు కష్టములలో మునిగి తేలుతున్నాడు. ఇక రైతుని గురించి ఆలోచించేవారేరీ?

ఖుర్లంపాటి రవి, శత్రుపురంవిపాడు, నందిగామ తాలూకా (కృష్ణా)

అనంతపురంలో నీలి పికారీల అవస్థ

అనంతపురం, జనవరి 30 : అనంతపురం పరిపాలనా కలెక్టరు ఆఫీసు దగ్గర నీలిపికారీవారు దాదాపు 400 మంది చాలా సంవత్సరాలుగా నివసిస్తున్నారు. వీరికి ప్రభుత్వము యిటీవల 56 కుటుంబములవారికి యిండ్లస్థలాలు ఇచ్చినా వారు కొటములు వేసుకునే పరిస్థితిలో కూడాలేరు. వారు కొటములో గూళ్ల మాదిరి గుంజలతో వేసుకొని పైకప్పుకు ఆటలు కప్పుకొని బతికిన పరిస్థితిలో బ్రతుకుతున్నారు. వీరికి విద్యరాదు. కాబట్టి. యిటీవల ఒక పథకాన విద్యా కేంద్రము ఏర్పాటు చేశారు కానీ పిల్లలను పంపు స్థితిలో లేరు. వీరు ఆడక్కు తినడం, కూలికిపోవడం, లైట్లు మోయడం, కొందరు మాత్రము పందులు, సాకడం, ఒకొక సారి కడుపు కాలితే దురలవాట్లకు పాల్గొనడం జరుగుచున్నది. ప్రభుత్వము వెంటనే ఈ వెనకబడ, అల్ప వర్గమునకు కొటములు వేసుకోడానికి ఆర్థిక సహాయం, వృద్ధాప్య పింఛను స్వంతం ఏదైనా వృత్తి చేసుకోడానికి కొంత సహాయము చేసితే ఈ కుటుంబములు బాగుపడగలవని సీకారి గంగులు, ఆంజనప్ప, శ్రీరాములు, మస్తిష్కా తెలియ జేసారు. (స్వ. వి.)

మాడేరీ సమస్య

ఈ క్రింది "మా వూరి సమస్య" ఇంపినవా రందరికి ఒక నెలరోజుల పాటు అంగ్రభాషతిక పంపుతాము. కొకర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు డివిజన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డుల పంపవద్దు (వాసి పంపవలయునను.)

వెలగలపన్నూరులో...

... కరెంటులేదు, ఒక కిలోమీటరు దూరంలో కరెంటు లైను పోతున్నప్పటికీ.

పి. రాజ్యలక్ష్మి, వెలగలపన్నూరు, పయా నూళ్ళూరుపేట, నెల్లూరు.

కర్మలవారిపల్లె సమస్య

జనాభా 4000 కాని ఇక్కడ ఆశుపత్రి లేదు.

కె. రామిరెడ్డి కేర్ టి. రామమల్లారెడ్డి, కర్మలవారిపల్లె, ఇమ్మడినేడుగు తాలూకా కడప.

పుల్లాయగూడెం కొరత

మా వూరి ప్రాథమిక బడికి భవనం లేదు.

టి. వీరారెడ్డి, పుల్లాయగూడెం, కూరెళ్ళ పేను, రామన్నపేట తాలూకా, నల్గొండ 508001

అరణ్య కాండ

యామిజాల పద్మనాభస్వామి

7 సర్గ

తావాం సుమహాభాగ!
మృగ సంఘాన్ సమాగతాన్ 20
హన్యాం నిశితధారేణ
శరేణ నతసర్వదా

మహాత్మా ఆలాటి అందమైన మృగాలి కాదు. క్రూర మృగాలు వందలు వందలుగా వచ్చినా ఇంకను. ఒకే ఒక్క వాడికంతో వాటి తలలన్నీ ఏక కాలములో తాటిపళ్లలాగా తెగి పడతాయి.

భవాన్ తత్రాభిషక్యేత
కింస్యాత్ కృచ్ఛతరం తతః 21
ఏతద్మే వ్యాఖ్యాతమేవానం

బిరంతు స సమర్థయో
తమేవముక్త్వా వరదం
రామసంధ్యా ముపాగమత్ 22

కాని ఆ పని నేనిక్కడ చెయ్యలేను. ఆ మృగాలకూ నీకూ అంత దగ్గర చుట రికం ఉన్నట్లు నీ మాటలవల్ల తెలుస్తూంది. కనుక చాలాకాలం యీ ఆశ్రమములో నివసించలేను. అని రాముడు సాయం సంధ్యోపాసన చేయబోయాడు.

అవ్యాప్య పశ్చిమాం సంధ్యాం
తత్రవాసమ కల్పయతు
సుతీక్ష్ణస్యా శ్రమే రమ్యే
సీతయా లక్ష్మణేన చ 23

సంధ్యోపాసన అయాక సీతతో తమ్మునితో సహా అందమైన ప్రకృతితో ప్రాదయా నందమైన ఆ ఆశ్రమములో ఉన్నాడు.

తతశ్శుభం తాపసభోజ్య మన్న
స్వయంసుతీక్ష్ణ: పురుషర్షభాభ్యాం
తాభ్యాం సుపక్వాన్యమృతోపమాత్మా
సంధ్యా నివృత్తేరజనీం సనీయ్య 24

సంధ్యోపాసన అయింది. సుతీక్ష్ణుడు ఋషులకు తగిన ఆహార పదార్థాలుసంతరించి వన వాస దీక్షితులైన సీతా రామ లక్ష్మణులకు తృప్తిగా సమకూర్చాడు.

(సశేషం)

'ఇప్పటిదాకా సినిమాల్లో నాకు 48 పెళ్లిళ్లు అయినాయి. 67 మంది రేప్ చేశారు—112 సార్లు నీళ్లల్లో తడిసాను అందుకే ఇక నాకు పెళ్లి చేసుకోవాలనిపించడం లేదు!'

విదేశీ జోక్యంవల్ల ఏ సమస్యా పరిష్కారం కాదు: ప్రధాని వివరణ

[illegible] 20 [illegible] ప్రభుత్వాన్ని సమర్థించి ప్రత్యేకించి [illegible] ప్రయోజనం ఉండబోదని [illegible] అన్నారు.

[illegible] సంయుక్త రాష్ట్రాలు [illegible] ప్రధాని ప్రస్తావించారు. ఇరాన్ లో [illegible] ఇరాన్ మీద [illegible] ఇరాన్ లో [illegible] ఇరాన్ లో [illegible] ఇరాన్ లో

[illegible]వింగ్ యూనిట్ ప్రయివేట్ లి

[illegible]స : 518, కల్బాదేవి రోడ్డు, బొంబాయి-400 002.

9 వ వార్షిక సర్వసభ్య సమావేశము

బొంబాయిలో 1978 డిసెంబరు 26 వ తేదీన జరిగిన గుజరాత్ సేవింగ్‌యూనిట్ ప్రయివేట్ లిమిటెడ్ 9 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఆర్. దోషి సమర్పించిన నివేదిక :

లేడీస్ అండ్ జెంటిల్‌మెన్,

మీ కంపెనీ తొమ్మిదవ వార్షిక సర్వసభ్యసమావేశంలో మీకు స్వాగతం పలుకడానికి నేను ఎంతో ఆనందపడుతున్నాను. డైరెక్టర్లతోడ్డు వార్షిక నివేదికను, 1978 మార్చి 31వ తేదీ వాటికి 1977—78సంవత్సరపు వార్షిక ఆకౌంట్లను మీరు జాగ్రత్తగా పరిశీలించాలన్న విశ్వాసం నాకుంది.

మన కంపెనీ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అయ్యాయని, ఈ సంవత్సరాంతానికి మన వాటిజ్య కార్యక్రమాలు ప్రారంభించి యాభైమూడు అవుతుందని తెలియజేయడానికి నేను సంతోషపడుతున్నాను.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దేశ ఆర్థికాభివృద్ధికి అనుసరించిన మన సంప్రదాయక పద్ధతులలో క్రమ్రత జనతా ప్రభుత్వం మార్పు తీసుకురావడం ప్రారంభించిన విషయం ఇప్పటికే స్పష్టమై వుంటుంది. ఆహార్పు ప్రధానంగా, గ్రామీణ ఆదాయ పరిశ్రమల పెరుగుదలలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత యిచ్చే మార్గంలో వుంది. అయితే అదే సమయంలో సంప్రదాయక చిట్ ఫండ్స్, ప్రైజ్ చిట్ పథకాల నిర్వహణకు సంబంధించినంత వరకు ప్రభుత్వం భిన్న వైఖరి అవలంబించిన విషయం కూడా మనపంలోకి తీసుకోవలసి వుంది. ప్రైజ్ చిట్స్ కంపెనీలను పూర్తిగా నిషేధించారు. సంప్రదాయక చిట్స్‌ను క్రమబద్ధం చేశారు. ఆ తేడా ఎంతకోహాపోతీతంగా వుంది. వాటి పని విధానంలో అక్కడక్కడ కొద్ది తేడా మినహా అని అన్ని దాదాపు ఒకేరకపు పని అయినప్పటికీ ప్రైజ్ చిట్స్ పథకాలకు, సంప్రదాయక చిట్స్‌కు అంతతేడాచూపించడం ఎందుకో నేను అర్థం చేసుకోలేక పోతున్నాను. రాష్ కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం 1978 ప్రయివేట్ చిట్స్ సంస్థలు—ఆయూరు చేయడం జరిగింది.

ఆ కమిటీలో ఈ క్రింది వారు సభ్యులుగా వున్నారు.

1) శ్రీ జేమ్స్ ఎస్. రాష్—చైర్మన్, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా.
(2) శ్రీ కె.బి.శ్రీ, జాయింట్‌డిప్యూటీ సీఏ ఆఫీసర్, డిపార్ట్‌మెంటు ఆఫ్ బ్యాంకింగ్ అపరేషన్ అండ్ డెవలప్‌మెంట్, రిజర్వుబ్యాంక్‌ఆఫ్ ఇండియా
(3) శ్రీ వి. జి. పాగెడె, జాయింట్‌లీగల్ అడ్వయిజర్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా.
(4) శ్రీ ఎ. హసీబ్, డైరెక్టర్, డివిజన్ ఆఫ్ ఫిస్కల్ అనాలిసిస్ ఎకనామిక్ డిపార్ట్‌మెంట్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా.
(5) శ్రీ డి.ఎం. సుక్థాంకర్, డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బ్యాంకింగ్, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ.
(6) శ్రీ ఆర్. ఎస్. బన్వాల్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ అండ్ ఇన్‌వెస్టిగేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ కంపెనీ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ.
(7) శ్రీ వి.నుబ్రహ్మణ్యం,చీఫ్ ఆఫీసర్, డిపార్టుమెంటు ఆఫ్ నాన్—బ్యాంకింగ్ కంపెనీస్,రిజర్వుబ్యాంక్‌ఆఫ్ ఇండియా కలకత్తా. (ప్రస్తుతం 1973నుంచి బొంబాయిలో పనిచేస్తున్నారు)
(8) శ్రీ బి. ఎస్. చికర్‌మన, అసిస్టెంట్ చీఫ్ ఆఫీసర్, డిపార్టుమెంట్ ఆఫ్ నాన్—బ్యాంకింగ్ కంపెనీస్, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, కలకత్తా.

పైన తెలియజేసిన వ్యక్తులను ప్రయివేట్ చిట్స్ సంప్రదాయ చిట్ కంపెనీల పని విధానాన్ని అంచనా వేయడానికి కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ అధ్యయన బృందాన్ని 1974 జూన్‌లో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నియమించింది. దేశ ద్రవ్య, బ్యాంకింగ్, విధానం సమర్థనానికి పోలీ వుండే విధంగాను, నాన్—బ్యాంకింగ్ కంపెనీలలో పొదుపు చేసుకొన్న డిపాజిట్లను ప్రయోజనాలకు కొంతవరకు రక్షణ కల్పించడానికి ఎంతవరకు ఉపయోగపడతాయో అంచనా వేయడానికి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1934 లోని III—బి అధ్యాయం, దాని సమరించి జారీచేసిన ఆదేశాలను లోతుగా పరిశీలించడానికి ఆ కమిటీని నియమించడం జరిగింది.

ఆ కమిటీ పరిశీలనాంశాలపై వివిధ కోణాలలో క్రమాభివృద్ధియాన్ని సేకరించే దృష్టితో ఆ అధ్యయన బృందము కొంతమంది వ్యక్తులకు, బ్యాంకర్లకు వాణిజ్యం, పరిశ్రమల వ్యాపారాలకు ప్రాతినిధ్యం వహించే సంస్థలకు తగిన లేఖలను పంపించింది. అయితే, ప్రయివేట్ చిట్ బెనిఫిట్ కంపెనీలకు సంబంధించిన సంస్థలకు ఆ లేఖలు పంపించలేదు. నాన్ బ్యాంకింగ్ కంపెనీల ఆదేశాల నమరిపాలు సమర్థంగా అమలుకు సంబంధించి కొంతమంది వ్యక్తులతోను, సంస్థ ప్రతినిధులతోను వ్యక్తిగతంగా కలుసుకొని చర్చలు జరిపారు. ఆ కమిటీ ఢిల్లీ, కలకత్తా, మద్రాసు మొదలైన కేంద్రాలను సందర్శించి [illegible] కూడా జరిపింది.

[illegible] చిట్స్, ప్రయివేట్ చిట్ [illegible] పని విధానాన్ని తాము [illegible] దాని ప్రతిపదికపై పని తమ నిధులను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆమోదించిందని, చట్టం కోసం దానిని ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగిందని, రాష్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. ఇప్పుడు ఆ విషయంపై అటువంటి కంపెనీ ప్రారంభకులను ఎవరినీ సంప్రతించలేదన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకురావలసియున్నాను.

పైన తెలియజేసిన వాస్తవాలనుబట్టి మన కంపెనీ1969లో ఏర్పాటుచేయగా1971లో ప్రభుత్వ చట్టం క్రింద ఏర్పడిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు శ్రీ జేమ్స్ ఎస్. రాష్, చైర్మన్, పరిస్థితి ఆ విధంగా వున్నప్పుడు అటువంటి ప్రయివేట్ బెనిఫిట్ కంపెనీలు లేనప్పుడే యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పెద్దఎత్తున అభివృద్ధి చెందడానికి

శ్రీ ఎస్. ఆర్. దోషి

అవకాశం వుంటుందన్న అభిప్రాయంతో శ్రీ జేమ్స్‌రాజ్ ఉన్నారు. అందువలనే, వాటిని నిషేధించాలని విషయం చెప్పాలి. కొద్ది సంవత్సరాల క్రితం మన కంపెనీ "గుజరాత్ సేవింగ్ యూనిట్" అన్న పేరునుంచి "యూనిట్" అన్న మాటను తొలగించే టట్టు చేయడానికి యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా తన శక్తికొంది ప్రయత్నించిన విషయాన్ని మీకు తెలియజేయడానికి స్వతంత్రిస్తున్నాను.

అయితే, కంపెనీ గట్టిగా తన వాదనకు నిలబడడంలో వారి ప్రయత్నంలో విజయం సాధించలేక పోయారు. దాని ఫలితంగా ఉత్తర ప్రత్యుత్తరాలు దాఖలు చేయవలసి వచ్చింది. ఆ రికార్డులే అసలు విషయాన్ని తెలియజేస్తాయి.

మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కమిటీలోని ఎనిమిదిమంది సభ్యులలో అయిదుగురు సభ్యులు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన వివిధ శాఖలకు చెందినవారు. ఇప్పుడు ఆలోచించండి మొత్తం ఎటువైపు వుంటుందో నిష్పక్షిక రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్కెలకు తప్పని సరిగా అనుగుణంగా వుంటుంది.

శ్రీ బి. ఎస్. చక్రవర్తి, శ్రీ డి. డి. ఖాన్వేలు నిమిత్తమాత్రులు. "ప్రజలనుంచి కొత్త డిపాజిట్లు సేకరించకూడదని నిషేధిస్తూ, 1973 జూలై 20వ తేదీన మన కంపెనీకి ఉత్తర్వు జారీ చేసినది ఆ వ్యక్తులే. ఆ ఉత్తర్వు నెంబరు డి. ఎస్. బి. సి. సి/425 / బి. ఎస్./1195—1973—74. ఉత్తర్వును 1973 ఆగస్టు నెలలో ఉపసంహరించుకొన్నారు. అప్పటి నుంచి, మన కంపెనీ బొంబాయి హైకోర్టుకు సమర్పించిన మినహాయింపుక్ పిటిషన్ 707—1973 లోని అంశాలను చేర్చడంద్వారా డి. ఎస్. బి. సి. ఆదేశాలలో మార్పులు చేశారు. అప్పటికే కూడా. "డిపాజిట్లు" అన్న పదాన్ని స్పష్టంగా నిర్దిష్టంగా నిర్వచించడం వారికి కష్టమైపోయింది. అంతిమంగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, మన కంపెనీ అంగీకరించిన షరతులను,ఆ షరతులను మన రెండవ మినహాయింపు పిటిషన్ 956—1974 లో పొందుపరచడం జరిగింది. బొంబాయి హైకోర్టు 1975 మే రెండవ తేదీన జారీచేసిన ఉత్తర్వు ద్వారా ఖాయ పరచింది. అధ్యయన బృందంలో సభ్యులుగా నామినేట్ చేసిన శ్రీ వి. జి. పాగెడె, శ్రీ ఎ. హసీబ్, శ్రీ ఆర్. ఎస్. బన్వాల్‌లు భారత ప్రభుత్వపు హైనాన్సు మంత్రిత్వ శాఖకు, కంపెనీ వ్యవహారాల శాఖకు చెందిన వారు. అటువంటి వారిమంచి ఆశించిన నిష్పక్షిక స్వభావాన్ని ఆ నివేదిక స్పష్టం చేస్తున్నది. మన కంపెనీపై నర్వ లీసుకొనమని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా పెక్కుసార్లు వారికి సలహా యిచ్చింది. కాని, వారు జయప్రదం కాలేకపోయారు. కాబట్టే అటువంటి పక్షపాతం గల నివేదికకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా మద్దతు లభించింది.

ప్రయివేట్ బెనిఫిట్ చిట్‌కంపెనీలను నిషేధించడానికి చట్టం చేయవలసిందని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వాన్ని అనేక సందర్భాలలో కోరింది. ఇప్పుడు వారు పక్షపాతంతో కూడిన రాష్ కమిటీ నివేదిక మద్దతు రూపములో ముందుకు వచ్చారు మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రయివేట్ చిట్ బెనిఫిట్ కంపెనీల పని విధానాన్ని పరిశీలించామని వారు చెప్పడం! కాని, వారు సమర్పించిన జాబితాను గమనిస్తే, ఒక్క కంపెనీపేరు కూడా అందులో మీకు కన్పించదు.

కనుక నిల్లలైన ప్రయివేట్ చిట్‌బెనిఫిట్ కంపెనీలను నిషేధించాలని, సంప్రదాయ చిట్స్‌ను క్రమబద్ధం చేయాలని భావించడం ఏ విధంగాను సమర్థనీయంకాదు. ఆపక్షితో పక్షపాతం లేకుండా ప్రయివేట్ బెనిఫిట్ చిట్ కంపెనీలకు పని విధానాన్ని ప్రభుత్వం గమనిస్తే అధ్యయనం పెట్టబడితే, క్రమబద్ధం చేసిన సంప్రదాయ చిట్ కంపెనీల మాదిరిగా కొనసాగడానికి అనుమతించబడితే, దేశ ఆర్థిక పురోగతికి మనం ప్రధాన వనరుగా వుండేవారమని నేను నమ్ముతున్నాను.

1969 నుంచి 1978 వరకు మొత్తం 18 కోట్ల రూపాయలను సేకరించగలమన్న భావంతో మన కంపెనీ పథకాలను ప్రారంభించింది. కాని, మన్నటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా జేసిన వివిధ ఆడ్డంకులవల్ల మన లక్ష్యాన్ని సాధించడంలో జయప్రదం కాలేకపోయాము. లేకపోయినట్లయితే,1978 నాటికి బ్యాంకులలో ఫిక్సెడ్ డిపాజిట్లు 200కోట్ల రూపాయలరకు చేరివుండేవడంలో నాకు ఎలాంటిసందేహంలేదు.బ్యాంకులలోని ఫిక్సెడ్ డిపాజిట్లు మొత్తం దేశ సౌభాగ్యానికి పాంధిక, ఆర్థిక లక్ష్యాలు సాధించవన్న నిర్ణయాలకు వచ్చినట్లయితే, నేను చెప్పగలిగింది ఏమీ లేదు. కాని, వాస్తవాలు అందుకు భిన్నంగా ఉంటాయి.

ప్రయివేట్ బెనిఫిట్ చిట్ కంపెనీలు, అవి ప్రారంభించిన వారికి మాత్రమే ఉపయోగపడతాయి గాని, ఏ విధమైన పాంధిక ప్రయోజనానికి ఉపయోగపడవని అధ్యయన బృందం ఆలోచించింది. నివేదికలో తెలియజేసినట్లు ఈ అంశం సంప్రదాయ చిట్స్‌కు సమానమే. అటువంటపుడు ప్రయివేట్ చిట్ బెనిఫిట్ కంపెనీలను నిషేధించి, సంప్రదాయ చిట్స్‌ను క్రమబద్ధం చేయడంవేమిటన్న ప్రశ్న ఉదయిస్తుంది. దీనికి కచ్చితమైన సమాధానం ఏమీ లేదు. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పమని వారిని నేను కోరుతున్నాను. ప్రయివేట్ చిట్స్‌కు సంప్రదాయ చిట్స్‌సుభ్య తేడాను వివరిస్తూ తమ వాదనకు పుష్టిగా సమాధానం వచ్చినట్లయితే, వారికి మరింత బద్ధుడనై ఉంటాను. రాష్ట్రప్రభుత్వాలు, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిట్టనిలువు పెక్కులుబృందాలను ఎదుర్కొన్న తరువాత బొంబాయి హైకోర్టు ఉత్తర్వు ద్వారా [మన మినహాయింపు పిటిషను నంబరు 956—1974] పరిమితులు విధించి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతించిన కంపెనీ మనది ఒక్కటేనని చెప్పడానికి విచారపడుతున్నాను. ఆ కష్టాన్ని ఎదుర్కొనడంలో శక్తిని, ధైర్యాన్ని యిచ్చిన గౌరవనీయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నేటి వరకు "డాపాజిట్" అన్న మాటను స్పష్టంగా నిర్వచించలేదని నేను స్పష్టంగా చెప్పగలను. ఆమోదించిన షరతులకు సంబంధించి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తో సంచిసంబంధాలు నిలబెట్టుకోడానికి కంపెనీ ప్రయత్నించింది. మీ పద్దెనిమిది నివేదికలనుబట్టి, కంపెనీకి 623—58రూపాయల [అలక్ష్యం చేయబడిన మొత్తం] విలువ మన వద్దనే వచ్చినట్లు గమనించగలరు.

మన కంపెనీ డివిజన్లకు వచ్చిన నష్టం వల్ల ఈ నష్టం సంభవించింది. అది లేకపోయినట్లయితే, కంపెనీకి3.271 [మూడు లక్షల రూపాయల లాభం వచ్చి వుండేది. కంపెనీ ఆర్థిక పటిష్టం కలిగివుండేది కంపెనీ యివ్వవలసిన అప్పులను చెల్లించగలస్థితిలో వుండేది మీరు గమనించే ఉంటారు. కంపెనీ ఇంత పురోగతిచెందటానికిబాటాలాట్లు,సభ్యులు ఏజంట్లు, స్నేహితులు,మొత్తంమీద వాణిజ్య వర్గాల హృదయపూర్వక, విజ్ఞాతితో కూడిన అభిమానమే కారణం.

మన (గూపులు అంటే బి. 1. బి. 2 బి 3, బి, సి, డి, ఎఎ, డయమండు, ప్రిన్స్, ఇప్పుడు మహాలక్ష్మి (గూపు [16 (గూపులలో పదవది] వరకిందలో కంపెనీ చెల్లించిన మొత్తం తిరిగి చెల్లించవలసిన పనిలేదు. 11వ (గూపు జైజవాన్ (గూపు 1979 సెప్టెంబరు 30వ తేదీకి మెచ్యూర్ అవుతుంది. మన 16 (గూపులలోను 10(గూపులను తిరిగి చెల్లించిన కంపెనీ మనదొక్కటే నని ఖచ్చితంగా చెప్పుకోవచ్చు.

మన డివిజన్ అయిన బి. ఎన్. యు. నిర్మాణ కంపెనీ 102 / 104, వాల్డ్ ప్రభాదేవి రోడ్, వర్లి, బొంబాయి పట్టణాన్ని 3.333 చదరపుగజాల స్థలంలో ఇప్పుడు నిర్మాణకార్యక్రమం చేపట్టింది. ఇప్పుడు నిర్మించతలపెట్టిన భవనం, లఘు పరిశ్రమల యూనిట్లు ఏర్పాటుకు ఉద్దేశించినట్టిది అభివృద్ధికి "గుజరాత్ యూనిట్ ఉద్యోగ్ భవన్" అని నామకరణం చేయడం జరుగుతుంది. ఆ భవనం మొత్తం ఎస్. ఎస్. ఐ. సుమారు 65,000 చదరపు అడుగుల, మార్కెట్ పెరుగుతున్న ధోరణిలో ఉన్నదని మీరు గమనించగలరు. మన ఈ డివిజన్ మంచి లాభాలు సంపాదించగల దన్న విశ్వాసం నాకు ఉంది.

నా ప్రసంగాన్ని ముగించేముందు నిలకడైన సహకారం హృదయ పూర్వకమైన నిజాయితీతో కూడిన అభిమానం మాపై సభ్యులు, ఏజంట్లు మరియు వాణిజ్యవర్గాలకు కంపెనీ తరపున నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కంపెనీపనిలో అత్యంత శ్రద్ధతీసుకొన్న బోర్డులోని నా సహచరులకుకూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.భవిష్యత్తులో వారి సహకారం, అభిమానం వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకు నా మీద, కంపెనీ మీదవుంచిన విశ్వాసానికి ఆగిన విధంగాకృషి చేయగలమనిమనవిచేసుకొంటున్నాను.నేడు ఈ సమావేశానికిహాజరై నందుకు మీకునాహృదయ పూర్వక కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.

జైహింద్ !

ఫర్ గుజరాత్ సేవింగ్ యూనిట్ ప్రయివేట్ లిమిటెడ్.
(ఎస్. ఆర్. దోషి)
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్.

భారత ప్రధాని శ్రీ మొరార్జీ, పశ్చిమ జర్మనీ ప్రధాని హెల్మట్ స్మిత్ కరచాలనం చేస్తున్నారు. ఉభయ దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకార ఒప్పందంపై 24వ న్యూఢిల్లీలో సంతకాలు చేసినప్పటి చిత్రం.

రాష్ట్రంలో రిపబ్లిక్ దినోత్సవాలు

రామళ్లకోట

కర్నూలు జిల్లా, రామళ్లకోట పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ శ్రీ డి. చిన్న రామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయులు, శ్రీ పి. కృపానందరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. కె. కృష్ణయ్య, యస్. ముహమ్మద్ ఆజం ప్రసంగించారు. పీర విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయబడినాయి. సభానంతరము సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

కణేకలు

అనంతపురం జిల్లా కనేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. రామప్ప జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు కూడా శ్రీ రామప్ప అధ్యక్షత వహించారు. పాఠశాల తెలుగు పండితుడు శ్రీ ఎం. రామకృష్ణారావు రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. హిందీ పండితుడు శ్రీఆర్. జాఫర్ బాలబాలికలకు మిఠాయిలు పంచి పెట్టారు. శ్రీ బి. కె. నాగరాజారావు వందన సమర్పణ చేశారు.

రాయదుర్గం

అనంతపురం జిల్లా రాయదుర్గం మాజీ శాసన సభ్యుడు శ్రీ శేషాద్రి అధ్యక్షతన జామియా అరేబిక్ కళాశాల, ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు జరిగాయి. డా. జాన్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. టి. పి. ఆర్. వో. శ్రీ కె. జె. సుందర రాజు ముఖ్య అతిథిగా వచ్చారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. హుస్సేన్ పీరాన్ స్వాగతం చెప్పారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగానే అంతర్జాతీయ బాలల సంవత్సరం కూడాపాటించబడింది. సర్వశ్రీ అమీర్ హంజా,డా.జాన్, ఎం. అబ్దుల్ బాసిత్, అబ్దుల్ కలాంఅహ్మద్ రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. బాలబాలికలకు మిఠాయిలు పంచి పెట బడినాయి. శ్రీ ఎం. అబ్దుల్ గని వందన సమర్పణ చేశారు.

ఘటకేసర్

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా శ్రీ సి.హెచ్. రామరాజు నాయకత్వంలో ఎన్. సి. సి. కేడెట్లు కవాతు ప్రదర్శన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. శ్రీధర్ జాతీయ పతాకం ఎగుర వేశారు. బాల బాలికలకు మిఠాయిలు పంచి పెట బడినాయి.

ఆత్మకూరు

కర్నూలు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని డివిజనల్ ఫారెస్టు కార్యాలయంలో ఆటవీ అధికారి శ్రీ ఉప్పులూరి పోలిరెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఫిరపురం రేంజి ఆఫీసరు శ్రీ నర్సింహారెడ్డి అహూతులకు మిఠాయిలు పంచిపెటారు.

ఎస్. సి. ఐ. కార్యాలయంపై శ్రీ పి. ఎం. వి. సుకుమార్ జాతీయ జెండా ఎగుర వేశారు. పట్టణయువజనతా కాంగ్రెసు (బ) వారు కూడా గణతంత్ర దినోత్సవం జరిపారు. యువజన కాంగ్రెసు (బ) అధ్యక్షుడు శ్రీ ఎ. అబ్దుల్ రవూఫ్ జెండా ఎగుర వేశారు. శ్రీయుతులు ఎం.అబ్దుల్ మాలిక్, మీర్ ముర్తుజా, బి. షేక్‌అహ్మద్, అలీ బాబా, మహమ్మద్‌రసూల్ ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు. పట్టణపై కిల్లు దుకాణాల సంఘాధ్యక్షుడు శ్రీ బి. ఎం. డి. షరీఫ్ జాతీయ గీతాలాపనతో సభముగిసింది.

బనగానపల్లి

కర్నూలు జిల్లా బనగానపల్లి ఆరుణ భారతి కార్యాలయ ఆవరణలో రిపబ్లిక్‌డే సందర్భంగా కవిసమ్మేళనం జరిగింది. నవభారత సమాజం వారు శ్రీమతి డా. డి. జయభారత రెడి అధ్యక్షత వహిం గాయత్రి దేవిచే జాతీయ పతాకావిష్కరణ చేయించారు.

ఉస్మానగంజ్

శ్రీ వహీద్ షాబాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీ రూప్ కె. ధార్, బిర్జిచంద్ అగర్‌వాల్ రిపబ్లిక్ దినోత్సవాలు జరిపారు.

కరీంనగర్

కరీంనగర్ ఆర్. ఎం. ఎస్. కార్యాలయంలో శ్రీ ఉప్పల రామేశం జాతీయ పతాకం ఆవిష్కరించారు. రిక్రియేషన్ క్లబ్బు, ముకురాంపురం తపాలా కార్యాలయం క్లబ్బుఆటల రాపోటీలు జరిపారు.

నిజామాబాదు

జిల్లా కలక్టరు వందన స్వీకారంచేశారు. పెరిలైజరు వాడకంలో నిజామాబాదు ప్రథమ స్థానం ఆక్రమించిందన్నారు.రూ.2 కోట్ల దాకా సన్నకారు, మధ్యతరగతి రైతులకు అమలిచ్చామని అన్నారు.

చిత్తూరు

రిపబ్లిక్ దినోత్సవం నాడు 32 అటవీ శాఖ సిబ్బంది విశిష్ట సేవ చేసినందుకు నగదు బహుమతులను జిల్లా కలక్టరు పంచి పెటారు.

కరీంనగర్

రిపబ్లిక్ దినోత్సవం నాడు జిల్లాకలక్టరు వందన స్వీకారం చేశారు. జిల్లాలోని మేటి క్రీడా కారులను గౌరవించారు. భారతరెడ్‌క్రాస్ సొసైటీ వారు ఇచ్చిన రెండు రిక్షాలను శ్రీ వి. సీతయ్య, మక్పాలకు పంచిపెటారు. రు. 3 లక్షలను 70 మందికి ఉపాధి కల్పనకు పంచి పెటారు.

లాల్ ధర్వాజా

చత్రినాకా వద్ద లాల్ దర్వాజా బయిల పోతలింగన్న దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కె. జైహింద్ పతాకావిష్కరణ చేశారు శ్రీటి. యాదగిరి అధ్యక్షత వహించారు. శ్రీవి. పోచయ్య వందన సమర్పణ చేశారు.

గాలిపురా

శాంతినికేతన్ ప్రాథమిక పాఠశాలలో శ్రీ కె. జైహింద్ పతాకావిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్.రంగారావు బహుమతులు పంచారు. రామచంద్రరావు దేవళం వద్ద చిత్రాయాత్ అసోసియేషన్‌వారు రిపబ్లిక్ దినోత్సవం జరిపారు శ్రీ కె. వెంకటరావు ఉపన్యసించారు. కె. రామమూర్తి వందన సమర్పణ చేశారు.

మలకపేట

హైదరాబాద్ యూత్ అసోసియేషన్ అక్బర్ బాగ్ చౌరస్తాలో శ్రీ కె. ప్రభాకర రెడ్డిచే పతాకా ఆవిష్కరణచేయించారు. యువజన సమాజ్యా పతాకాన్ని శ్రీ సుధాకర్ ఆవిష్కరించారు.

దిల్‌సుక్‌నగర్

నవభారత సమాజం వారు శ్రీమతి డా. డి. జయభారత రెడి అధ్యక్షత వహిం గాయత్రి దేవిచే జాతీయ పతాకావిష్కరణ చేయించారు.

REQUIRED
AREA DISTRIBUTORS
FOR
Paris Beauty
BRA & PANTY
(COTTON & NYLON)
Applicants should be financially sound with good show-room facility in main market. Past experience in similar or allied line will be a preference. Apply immediately with full details to:
PARIS BEAUTY SALES CORPN.
Post Box No. 2512, New Delhi-110005 Ph. 566594
TRENDS

ఎన్నో సూపర్ హిట్ చిత్రాలు అందించిన సుప్రసిద్ధ దర్శకుడు బి.కృష్ణమూర్తి గారి సారథ్యంలో పరిణత — పరిపక్వత గల రాధిక, కరణ్ జత్రుల జంటగా ఆకర్షణీయ పాటలతో ఫిలిమ్ కుటుంబం దయించు ఫిలిమ్ వారి
రామా గెలుపు నీదే!
ఫిబ్రవరి 2 విడుదల!
అర్పణం: ఆర్. త్యాగరాజన్ నిర్మాత: రాపులఅంకయ్యగౌడ్
ప్రముఖులపాటి ఆనందనారాయణుడు
A.S.N.D.U/A.T.P.D.

తప్పక చూడండి!
భారతీయ ఇంటర్ నేషనల్ సమర్పణం
ఆడదంటే అలుసా
ఉత్తర: యమ్.మల్లికార్జునరావు నిర్మాత: జి. భాస్కరరావు



అంధ్ర: తారకిరామ ★ సీడెడ్: నవభారత్ ★ నైజాం: ఉమ

Printed and published for Nageswara Rao Estates P Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha K Phones : 36992, 35867

ఎన్.బి.వి.ఎన్. ఫిలింస్
నాయకుడిది నాయకుడిది
ఆందుల, అభిమానాన్ని మరగొన్న కమలహాసన్ విపాలిశిరయుంబోయి బిడేడు ప్రజాదరణను పొందుతున్నవినోదాత్మక చిత్రం!
కలర్
సమర్పణ: నిర్మాత: సంగీతం: శ్రీవారధావ్, బి. రాధామనోహరి